ప్రజాశక్తి

ఆదివారం 6 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కుండపోత

- అన్నదాతను ముంచిన అకాల వర్షం
- తడిసిపోయిన మొక్కజొన్న
- ఇటుక పరిశ్రమకు తీవ్ర నష్టం

భట్టిప్రోలులో మొక్కజొన్న గింజలను ఆరబోసిన రైతులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు, కొల్లూరు

బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో శనివారం కుండపోత వర్షం కురిసింది. అకాల వర్షంతో రైతులకు నష్టాలు తప్పేలా లేవు. మొక్కజొన్న పంట తడిసి ముద్దయింది. కొల్లూరు వర్షం కారణంగా ఇటుక పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

భట్టిప్రోలు మండలంలో పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రహదారులు పూర్తిగా ▶ 2లో

కొల్లూరులోని ఓ ఇటుక బట్టీలో నిలిచిన వర్షపునీరు

సామాజిక విప్లవయోధుడు జగ్జీవన్‌రామ్

8లో ▲

'ఉపాధి' లక్ష్యాల సాధనకు కృషి

కలెక్టర్ తమీమ్‌అన్సారియా

8లో ▲

కుండపోత

(మొదటిపేజీ తరువాయి)

జలమయమయ్యాయి. అనేక గ్రామాల్లో మొక్కజొన్న కండె విరిచి యంత్రాల ద్వారా వచ్చిన గింజలను పరదాలపై ఆరబెట్టిన తరుణంలో ఒక్కసారిగా వర్షం రావడంతో అన్నదాత దిక్కుతోచని స్థితిలో ఉండిపోయాడు. సమీపంలోనే ఉన్న పరదాలను కప్పే ప్రయత్నం చేయగా అప్పటికే పలు కల్లాలలో ఉన్న గింజలు వర్షానికి తడిసిపోయాయి. అదే రీతిలో ఈదురుగాలులకు కండె దశలో ఉన్న మొక్కజొన్న పైరు పూర్తిగా నేలవాలింది. దీనివల్ల గింజ పాలు పోసుకునే దశలో ఉన్న కండె దెబ్బతిని తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి అకాల వర్షం ఈదురు గాలులకు తడిచిపోయి, పడిపోయి నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు ఆరు ఎకరాలకు పైగా ఈ ఏడాది జొన్న, మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. దీనిలో ఇప్పటివరకు 20 శాతం కూడా పంట చేతికందలేదు. ప్రస్తుతం కండె తయారై విరిచి మిషన్ ద్వారా గింజలను ఆరబోసే పనిలో నిమగ్నమయ్యారు.

ఇటుక రాయి పరిశ్రమకు తీవ్ర నష్టం

కొల్లూరులో శనివారం కురిసిన భారీ వర్షానికి కళ్లాల్లో ఉన్న పచ్చి ఇటుక రాయి పూర్తిగా తడిసి ముద్దయింది. దీనిని తిరిగి మరలా రాయి తీయాలంటే రెట్టింపు ఖర్చవుతుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ల నుంచి కొల్లూరు మండలంలోని ఇటుక రాయి పరిశ్రమ నష్టాల బాటలో నడుస్తోంది. ఈ వర్షం మరింత నష్టాన్ని కలిగించిందని యజమానులు చెబుతున్నారు.

విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

మాట్లాడుతున్న ఎస్ఐ శివరామయ్య

విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని ఎస్ఐ శివరామయ్య అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని శ్రీ నారాయణ పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మన మంచిని కోరేది ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. వారు ఏదైనా చిన్న దెబ్బ కొట్టినా అది మన భవిష్యత్తు కోసమేనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఏం చేస్తున్నారనే విషయంపై నిఘా ఉంచాలని అన్నారు. మంచిగా చదువుకుంటేనే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని, పక్కదారి పడితే జీవితమే నాశనం అవుతుందని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఇక్కడ చదివిన ఎంతోమంది విద్యార్థులు మంచి స్థాయిలో ఉన్నారని చెప్పారు. పాఠశాలలో తాము ఎంత చదివించినా ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా కొంచెం చొరవ చూపించాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థుల డాన్సులతో పాఠశాల ప్రాంగణం అంతా ఆనంద వాతావరణం నెలకొంది. డీజే స్టెప్పులతో మోత మోగించారు. చిన్నారుల డ్యాన్స్‌కు తల్లిదండ్రులు సైతం చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ప్రజాశక్తి-మార్కాపురం

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం సరికాదని, ఆ విధంగా వ్యవహరిస్తే మందుబాబులపై చర్యలు తీసుకుంటామని మార్కాపురం 2వ పట్టణ ఎస్ఐ డాక్టర్ ఎం రాజ మోహన్‌రావు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు శివారు ప్రాంతాల్లో ఎస్ఐ రాజమోహన్‌రావు తనిఖీలు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిని మందలించారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పద్ధతి మార్చుకోకపోతే, మరోసారి ఈ విధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని వై చెర్లోపల్లి గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. నాటు సారా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్న 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ కేసులో పిక్కిలి వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని ముద్దాయిగా చేర్చారు. బెల్లం సరఫరా చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పాత నేరస్తులు ఇద్దరిని తహశీల్దారు శాంతి ముందు హాజరుపరచి బైండోవర్ కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHEEMAKURTHI BHAVANI VENKATA SYMALA (Old Name) W/o. CHEEMAKURTHI VENKATA RAMESH Resident of R/o.Gupthas Royale Apartment, A-Block-304,Dharavari Thota 4th Line,Ongole, Prakasam District-523001, Andhra Pradesh. I Have Changed my name as CHEEMAKURTHI BHAVANI VENKATA SYAMALA(New Name) W/o.CHEEMAKURTHI VENKATA RAMESH Here after my name is known as CHEEMAKURTHI BHAVANI VENKATA SYAMALA (New Name) W/o.CHEEMAKURTHI VENKATA RAMESH

PIO LOST

My son **NALLURI CHARVIK** Original PIO Card (Persons of Indian Origin) (Date expired) was lost while I was travelling from Rtc Busstand to my house (Samatha Nagar) in Ongole. PIO Number - **P0420115.** Issued on the name of **GORANTLA ANITHA** Mother of **NALLURI CHARVIK.** If anyone find it, please inform at the following mobile number immediately. Phone Number- **8792856284**

PASSPORT LOST

My son **NALLURI CHARVIK** Two Original Passports (Old & New Date Expired) was lost while I was travelling from Rtc Busstand to my house (Samatha Nagar) in Ongole.Two passports bearing numbers (1) **455864120** (2) **515286824.** Issued on the name of **GORANTLA ANITHA** Mother of **NALLURI CHARVIK.** If any one find it, please inform at the following mobile number immediately. Phone Number- **8792856284**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 75/2025
OS No : 103/2008

బూసి లక్ష్మీనారాయణ ..... పిటిషనరు
వర్సెస్
బొమ్మిశెట్టి శ్రీరామమూర్తి (డైడ్) వగైరాలు ....రెస్పాండెంట్లు

నోటీసు

To
R12) పాటిబండ్ల సుధాకర్, తండ్రి కృష్ణ స్వామి, చింతల, అల్లూరు గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ జారీ కాబడి యుండలేదు కానా శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా తేది 17-04-2025న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరబోయిన కోటయ్య
పేర్ల మల్లిఖార్జునరావు
పసుపులేటి గోపాలరావు
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : 9440510269

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 76/2025
OS No : 103/2008

బూసి లక్ష్మీనారాయణ ..... పిటిషనరు
వర్సెస్
బొమ్మిశెట్టి శ్రీరామమూర్తి (డైడ్) వగైరాలు ....రెస్పాండెంట్లు

నోటీసు

To
R12) పాటిబండ్ల సుధాకర్, తండ్రి కృష్ణ స్వామి, చింతల, అల్లూరు గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబర్ గల పిటిషన్ లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ జారీ కాబడి యుండలేదు కానా శ్రీ యుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా తేది 17.04.2025 న ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు
మోరబోయిన కోటయ్య
పేర్ల మల్లిఖార్జునరావు
పసుపులేటి గోపాలరావు
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు
సెల్ : 9440510269

పబ్లిక్ నోటీస్

యావన్మందికి నా క్లయింట్ వెన్నపూస పెద్ద మాలకొండయ్య గారి కుమారుడు బాల మాల కొండయ్య యిచ్చిన మేరకు ఈ నోటీసు యివ్వడమైనది.

నా క్లయింట్ తేది 27-02-2007న నెల్లూరు టౌన్ నివాసి అయిన దేసు లక్ష్మమ్మయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు మరియు కొరిశపాడు గ్రామ నివాసి అయిన మిత్తింటి సుబ్రమణ్యం గారి భార్య రాజ్యలక్ష్మీ అనువారల వద్ద నుండి వారికి డాక్యుమెంటు నెంబర్లు 355/1996 మరియు 356/1996ర్లు ద్వారా సంక్రమించిన ఆస్థి "ఒంగోలు సబ్.డి., ఒంగోలు మున్సిపాలిటీ 5వ వార్డు 17వ బ్లాకు, టి.యస్.నెం. 1139/3 రులోని 2417.25 చ.అ. గల స్థలమును. నా క్లయింటు వారి వద్ద నుండి తేది:27-02-2007న స్థిరాస్థి స్వాధీనపరచిన విక్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసుకొని, ఒంగోలు రిజిస్ట్రారు వారి కార్యాలయములో దస్తావేజు నెం.2276/2007గా రిజిష్టరు పొందియున్నాడు. అప్పటి నుండి సదరు ఆస్థిని నా క్లయింటు తన స్వాధీనములో వుంచుకొని సర్వసంపూర్ణ హక్కు అధికారములతో అనుభవించుకొనుచున్నాడు. సదరు లింకు డాక్యుమెంట్లు నెం.355/1996 మరియు 356/1996లనుతేది:03-04-2025న మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో నాక్లయింటు ఒంగోలులోని రైల్వే స్టేషన్ దగ్గర గలహాస్పటల్లో ట్రీట్‌మెంట్ తీసుకొని కొత్తపట్నం బస్టాండ్‌కు ఆటోలో వెళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. సదరు లింకుడాక్యుమెంట్లు ఎంత వెతికినను కనిపించలేదు. కావున సదరు లింకు డాక్యుమెంట్లు ఎవరికైనా కనిపించిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
మారెడ్డి నరేంద్ర రెడ్డి
అడ్వకేట్, రాజా పానగల్ రోడ్డు
8వ క్రాస్ రోడ్డు, ఒంగోలు
సెల్ : 9705541224

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: ONGOLE
A.R.C. No.57 /2018

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chirala Branch, Rep. By it's Asst Divisional Manager, ...Disputant
And
Bontha Subba Rao, **& Others** ...Opponents

Notice to Opponents 1 to 5

1.Bontha Subba Rao,S/o Sambaiah, Aged About:50 years, Occ:Panchayathi Secretary returugramapanchayathi. R/o: Srivenkateswaranagar, Opp.auto nagar, Epurupalem, Prakasam (Dist). **(Opponent-1)**

2.Katta Sathyanarayana,S/o, Venkateswarlu, Aged about: 49 years,Occ: Hostel Welfare officer, S.C.Boyshostel, Kakumanu,R/o:D.no:10-32-14, Amaravathi plats, Chenchupet, Tenali Guntur (Dist). **(Opponent-2)**

3.KoduriVenkata Subba Rao,S/o:Venkateswarlu, Aged about:56 Years, Occ: Constable,Tenali III town P.S .R/o:D.no:1-6-60B,04,Rail Pet, Bapatla, Guntur (Dist). **(Opponent-3)**

4.Gundavarapu Raja Durga Prasad,S/o. Ranga Rao, Aged about:44 Years, occ: Panchayat Secretery, Ponnur, R/o:D.no:19-13-11/A,Karnamgari Street, Ponnur,Guntur (Dist). **(Opponent-4)**

5.Shaik Masthan Vali,S/o:Masthan Saheb,Aged about:57 years,occ:S.G.T Spl. Municipal Ele,School,Bapatla.R/o:D.no:14-5-115,30,Islam Pet, Bapatla, Guntur (Dist). **(Opponent-5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar Chits ordered notice to all of you and posted the case to 16-04-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Ongole on **16-04-2025** at **10-30** A.M. in person , failing which the matter will be decided in your absence.

(By order of the Honorable Deputy Registrar)
Hearing Date: 16-04-2025
M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Asst Divisional Manager.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 423/2021

చెన్నుపాటి వెంకటరమణయ్య ...... వాది
Vs
చప్పిడి వెంకటేశ్వరరావు మరికొందరు ...ప్రతివాదులు

To
D1)
చప్పిడి వెంకటేశ్వరరావు తండ్రి వెంకటరావు,
శాంతి అపార్ట్మెంట్, ప్లాట్ నెంబర్ 302,
ఎన్టీఆర్ కాలేజీ దగ్గర, అద్దంకి, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాని వాది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనకు రిజిస్టర్ చేయమని కోరుచూ దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది:30-04-2025న ఉదయం 10.30 ని.ల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోనేది. లేనిచో దావాని మీ పరోక్షముగా తీర్మానింపబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మోతుకూరి సుభాష్‌బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో
O.S.No : 240/2024

Between:-
పాబోలు శివ ప్రసాద్ ..... వాది
V/s
మువ్వల సుబ్రహ్మణ్యం ....ప్రతివాది

To
మువ్వల సుబ్రహ్మణ్యం, S/o ఆంజనేయులు
R/o పర్చూరు గ్రామం, పర్చూరు మండలం.
బాపట్ల జిల్లా.

పై కోర్ట్ నందు వాది ప్లైంట్ పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.28-04-2025. కావున మీరు పైకోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.28-04-2025న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీపరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియచేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ : 28.04.2025
పర్చూరు
తేదీ : 03-04-2025

ఇట్లు
పూరిమెట్ల జాన్‌బాబు
వాది తరపు అడ్వొకెటు,
పర్చూరు.

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్:246/2024

కొత్తూరి వెంకట చెంచు సుబ్బరాయుడు ...వాది
వర్సెస్
షేక్ బాజీ వలి ..ప్రతివాది

To,
షేక్ బాజీ వలి, తండ్రి ఇస్మాయిల్,
నివాసం గుద్దేటి వారి వీధి, పొదిలి టౌన్,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

అనువారికి పై నెంబరు దావాలో పరిహారం నిమిత్తం వాది, నీ మీద దావా దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తే.29-04-2025దిన అయిఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10-30 ని.లకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీకోర్టువారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీపరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :29-04-2025
పొదిలి
తేదీ :05-04-2025

ఇట్లు
ఎం.వి.రమణ కిషోర్,
బీకాం, ఎల్.ఎల్.బి,
అడ్వకేట్ మరియు నోటరీ,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9948139224.

కృపానందం సేవలు చిరస్మరణీయం

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి- కొల్లూరు

కామ్రేడ్ అమృతలూరి కపానందం సేవలు చిరస్మరణీయమని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. మండల పరిధిలోని ఆవులవారిపాలెంలో కామ్రేడ్ అమృతలూరి కపానందం సమస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈ సభకు సిపిఎం మండల కమిటీ సభ్యులు పి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో సిపిఎం . గంగయ్య మాట్లాడుతూ కృపానందం కొల్లూరు మండల తొలి ఎంపిపి చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించినట్లు తెలిపారు. కపానందంపై కాంగ్రెస్ గూండాలు కత్తులతో దాడులు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తన చివరి శ్వాస వరకూ సిపిఎంలో కృపానందం కొనసాగడం గొప్ప విశేషమని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య, కొరటాల సత్యనారాయణ స్ఫూర్తితో తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకూ నడిచిన వ్యక్తి కపానందమని తెలిపారు. డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి మాట్లాడుతూ కృపానందం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం తపనపడేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, కొల్లూరు మండల అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య, బాపట్ల జిల్లా నాయకుడు నూతల పట్టి కోటేశ్వరరావు, తెనాలి నాయకుడు ములక శివ సాంబిరెడ్డి, సిపిఎం దుగ్గిరాల కార్యదర్శి జెట్టి బాలరాజు, వేమూరు, భట్టిప్రోలు మండలాల కార్యదర్శులు ఆగస్టీన్, సుధాకర్, రేపల్లె డివిజన్ కార్యదర్శి మణిలాల్, లాయర్ల సంఘం నాయకుడు స్టాలిన్, సిపిఎం కొల్లూరు మండల కమిటీ సభ్యులు టి.సురేష్, బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

శ్రీధర్ మృతి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి బాపట్ల

కామ్రేడ్ జేబీ.శ్రీధర్ మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ఇటీవల మృతి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సంస్మరణ స్థానిక అంబేద్కర్ భవన్ శనివారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఏపి వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుకోటేశ్వరరావు, ఆవుల శేఖర్, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పలువురు జేబీ శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కె.రామకృష్ణ మాట్లాడుతూ శ్రీధర్ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడ్డ వ్యక్తిఅని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు చేశారన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడూతూ ప్రజా ఉద్యమకారుడు శ్రీధర్‌ను కోల్పోవటం బాధాకరమన్నారు. సిద్ధాంతాల కోసం కష్టమైన నష్టమైన ధైర్యంగా ముందు ఉండేవారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో శ్రీధర్ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడేవారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమెత్స దుర్గా భవాని, దళిత హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగూరి రాధా కృష్ణమూర్తి, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్, వెంకట్రావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి మజుందర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.రత్నకుమారి, ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి గుదే రాజారావు, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మత్స్యకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు దొనెపూడి రవికుమార్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.రామకృష్ణ, ఆరేటి రామారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఐక్క వెంకట రామకృష్ణారెడ్డి, సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు చిరమల ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ

గేట్లకు తాళాలు వేసి అవమానించారు

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించకుండా మున్సిపల్ కమిషనర్ గేట్లకు తాళాలు వేయించి చైర్మన్‌గా తనను, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను అవమాన పరిచినట్లు చీరాల మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతిని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని భారత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే మున్సిపల్ కమిషనర్ తాము జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించ కొనేందుకు వీలు లేకుండా ఉద్దేశ్యం పూర్వకంగా గేట్లకు తాళాలు వేసినట్లు తెలిపారు. గేట్లకు తాళాలు వేసిన కమిషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ చర్యలను ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసు కెళ్తామని ఆయన తెలిపారు. గేటుకు తాళం వేయడంతో గేటు బయటే జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు.

గేటు ఎదుట నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

శ్రీరామనవమి వేడుకలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి నిర్వహిం చారు. అనంత రం శ్రీరామనవమి వేడుకలు శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశనాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జగ్జీవన్‌రామ్ జీవిత విశేషాలు, సమాజానికి ఆయన చేసిన కృషి విద్యార్థులకు వివరించారు. శ్రీరామ నవమి విశిష్టత, శ్రీరాముని సద్గుణాలు, ధర్మ పరిపాలన, శ్రీరాముడి జీవిత చరిత్ర గురించి వివరించి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. అనంతరం పాఠశాల 8వ తరగతి ఫ్లెమింగ్ విద్యార్థులు డ్యాన్స్, కిండర్ గార్డెన్ పిల్లల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన చేస్తున్న బాలికలు

వృద్ధుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-కొండపి

కొండపి పోలీసు స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కనిగిరి డిఎస్‌పి సాయి ఈశ్వర్ యశ్వంత్ వివరాలు వెల్లడించారు. కొండపి మండల కె.ఉప్పలపాడు గ్రామానికి ఓ వృద్ధుడు బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిపారు. దీంతో అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, రౌడీ షీటు ఓపెన్ చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. పచ్చాకు పనుల నిమిత్తం ఇతర గ్రామాల నుంచి కె.ఉప్పలపాడు వచ్చిన కూలీలకు చెందిన బాలికను వృద్ధుడు మచ్చిక చేసుకున్నట్లు తెలిపాడు. తర్వాత బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లుగా వివరించారు. బాలిక తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. విలేకర్ల సమావేశంలో కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని పెద్ద యాచవరం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కాపురం నుంచి గజ్జలకొండకు వెళ్లే రైల్వే ట్రాక్ మార్గమధ్యంలో స్టోన్ నెంబర్143/4-2 వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు ట్రాక్ మెన్ మార్కాపురం రైల్వేస్టేషన్ మాస్టర్‌కు తెలిపాడు. స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసు నమోదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో మృతదేహం ఫొటోలు పోస్ట్ చేశారు. దొనకొండ మండలం మల్లంపేట గ్రామానికి చెందిన యర్రగుంట్ల అల్లూరయ్య(48) మృతదేహంగా గుర్తించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి మృతుడు అల్లూరయ్యగా నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఈ హరికృష్ణారెడ్డి తెలిపారు.

గోవా మద్యం పట్టివేత

ప్రజాశక్తి-కంభం

మండల పరిధిలోని చిన్న కంభం గ్రామంలో నక్క ప్రసాద్ అనే వ్యక్తి గోవా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్య, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. ప్రసాద్ ఇంటిలో సోదాలు నిర్వహించి గోవా మద్యం 53 ఫుల్ బాటిళ్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంధ్యాలకు చెందిన బెస్త హరికృష్ణ అనే వ్యక్తి గోవా నుంచి మద్యం తెచ్చి తనకు అందజేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- శింగరాయకొండ

ట్రాక్టర్ టైర్లు మనిషి మీద నుంచి వెళ్లి ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఊళ్లపాలెం వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో శింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామానికి చెందిన ఏలుపాటి మల్లికార్జునరావు (40) మృతిచెందాడు. మృతుడు హైదరాబాదులో బేల్దారు పని చేసుకుంటూ జీవిస్తున్నాడు, పది రోజుల క్రితం తన అత్తగారి ఊరైన బింగినపల్లి గ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో శింగరాయకొండ నుంచి బింగినపల్లి గ్రామానికి వెళ్తున్నాడు. జగనన్న కాలనీ వద్దకు వెళ్లేసరిగా ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బైకు ఢీకొంది. దీంతో మల్లికార్జునరావు కింద పడిపోయాడు. అదే సమయంలో ట్రాక్టర్ అతని మీద నుంచి వెళ్లింది. దీంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లికార్జునరావు మృతిచెందాడు. స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనేవారు రాక.. అప్పులు తీరక..

- పడిపోయిన ఇటుకల కొనుగోళ్లు
- నష్టాల బాటలో పరిశ్రమలు
- ఆందోళన యాజమానులు, వ్యాపారులు

ప్రజాశక్తి-వేమూరు

ఇటుకల తయారీ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాయి. ఇటుకలు కొనుగోళ్లు చేసే నాథుడే కనిపించడం లేదు. దీంతో పెడుబడులు రాక..వడ్డీలు పెరిగి నష్టాలకు గురికావాల్సి వస్తుందని ఇటుక భట్టి యజమానులు, వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటుక తయారీ పరిశ్రమలు ఉన్నాయి.ఒకప్పుడు కొల్లూరు ఇటుక అంటే ఇతర రాష్ట్రాల్లో కూడా పేరు ఉండేంది. నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయడం, అత్యంత మన్నిక కలిగి ఉండటం, గృహ నిర్మాణానికి అనుకూలంగా ఉండటం, ఏళ్ల తరబడి శాశ్వతంగా ఉంటుందని నమ్మకంతో ఇక్కడి ఇటుకలను దూర ప్రాంతాల వారు సైతం కొనుగోలు చేసేవారు. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక వ్యయ ప్రయాసలకు ఒర్చి ఇటుకలను తయారు చేస్తున్నారు. అయితే ఇతర ప్రాంతాల్లో నాణ్యత లేకపోయినా రాయి సైజు పెద్దగా ఉండి తక్కువ ధరకు లభిస్తుండటంతో ఇక్కడి ఇటుకు ప్రాధాన్యత తగ్గింది. ప్రస్తుత ధరలకు అనుగుణంగా లక్ష ఇటుకలు తయారు చేస్తే లక్ష రూపాయలు నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని యజమానులు వాపోతున్నారు. ఇసుక తయారీలో వినియోగించే ఊక , బొగ్గు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం లారీ బొగ్గు రూ.4 లక్షల ధర పలుకుతుంది. ఇతర సామగ్రి ధరలు కూడా విఫరీతంగా పెరిగిపోయాయి. ఒకప్పుడు ఒక్కోబట్టిలో 70 నుంచి 100 మంది కూలీలు ఇటుక తయారీ పనిలో ఉండేవారు. ప్రస్తుతం 10 నుంచి 20 మంది కూడా అందుబాటులో ఉండటం లేదు. ఈ కారణంగా యజమానులు కూడా ఇటుకల తయారీకి ముందుకు రావడం లేదు. గత సీజన్‌లో కష్ణానది వరదల కారణంగా ఇటుక బట్టీలన్ని మునిగిపోయాయి. సామగ్రి మొత్తం వరదలో కొట్టుకుపోయింది. కార్మికుల కోసం వేసిన షెడ్లు మొత్తం నామరూపాలు లేకుండా పోయాయి. దీంతో ఇటుక బట్టీల యజమానులు లక్షలాది రూపాయలు నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు సీజన్ ప్రారంభం కావడంతో కూలీలకు కావలసిన షెడ్లు నిర్మించుకోవడం, మెటీరియల్ సమకూర్చుకోవడం వారికి అదనపు భారంగా మారింది. మారాయి. దీనికి తోడు ప్రసుత్తం ఇటుకల ధర తగ్గింది.

బట్టీలో ఇటుకలు పేరుస్తున్న కూలీలు

కొల్లూరు ఇటుక కనుమరుగయ్యే పరిస్థితి

నష్టాలను చవిచూస్తున్న ఇటుక పరిశ్రమ ఇదే రీతిలో కొనసాగితే భవిష్యత్తులో కొల్లూరు ఇటుక కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని బట్టీల యజమానులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ నష్టాలను సైతం భరించి వ్యాపారం చేసినట్లు తెలిపారు. పెట్టుబడులు వచ్చే మార్గం లేక ఉన్న ఆస్తులు పోయి అప్పుల ఊగులో కూరుకుపోయే పరిస్థితి ఎదురైందని వారు వాపోతున్నారు. వ్యాపారం పడిపోవడానికి ఇతర ప్రాంతాల్లో తయారు చేసిన ఇటుక ఇక్కడకు రావడమే కారణమని వారు చెబుతున్నారు. కష్ణాజిల్లా నుంచి ఇటుక రాయి బాపట్ల గుంటూరు జిల్లాలకు సరఫరా కావడంతో ఇక్కడ పరిశ్రమ మూత దశకు చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుకు పరిశ్రమపై రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్, సేల్స్ టాక్స్, పోలీస్ అధికారుల ఆగడాలను తట్టుకోలేకపోతున్నామని వారు వాపోతున్నారు. మామూలు ఇవ్వక పోతే తమపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇతర జిల్లాల ఇటుకలను అరికట్టాలి

వెలివల గోపి, ఇటుక బట్టి యజమాని

ఇతర జిల్లాల నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇటుకల తీసుకొస్తున్నారు. వాటి అలరికట్టాలి. లేక పోతేక ఇక్కడి యాజమానులు, వ్యాపారులు నష్టాలు ఊబిలో కూరుకు పోవాల్సి వస్తుంది. కొల్లూరు ఇటుక రాయికి ఎంతో చరిత్ర ఉంది. ఈ నేపథ్యంలో కొల్లూరు ఇటుక పరిశ్రమలను నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

మెటీరియల్‌పై రాయితీలు ఇవ్వాలి

ఎ.శివయ్య, గాజులంక గ్రామం

కొల్లూరు ఇటుక పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయి. వాటిని సంక్షోభం నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ఇటుక తయారీకి వినియోగించే మెటీరియల్‌పై రాయితీలు అందించాలని, అధికారుల ఒత్తిడిని తగ్గించాలి. పరిశ్రమ ముందుకు కొనసాగించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటుక పరిశ్రమ ద్వారా ప్రభుత్వానికి అందే ఆదాయం తగ్గకుండా చర్యలు తీసుకోవాలి.

పుట్టంరాజు దంపతులను సన్మానిస్తున్న నాయకులు

'పుట్టంరాజు'కు సన్మానం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక సేవాకారుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. అందులో భాగంగా సాహితీ కౌముది మరియు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరాయకొండ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. సభకు సాహితీ కౌముది గౌరవాధ్యక్షుడు, విశ్రాంత అధ్యాపకుడు వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ పుట్టంరాజు సాధన అద్దంకిని రాష్ట్ర స్థాయిలో నిలిపినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నల్లూరి మస్తానరావు మాట్లాడుతూ పుట్టంరాజు తెలుగు భాష చేసిన సేవలకు గుర్తింపుగా తగిన గౌరవం దక్కిందన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల బాపయ్యచౌదరి మాట్లాడుతూ అద్దంకిలో విశ్రాంత ఉద్యోగుల భవనం ఏర్పాటులో శ్రీరామచంద్రమూర్తి పాత్ర ఎనలేనిది అని కొనియాడారు.అనంతరం పుట్టంరాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చుండూరి మురళీ సుధాకరరావు, గాడేపల్లి దివాకరదత్తు, డివిఎం. సత్య నారాయణ, బాలసుబ్రహ్మణ్యం, గోరంట్ల బ్రహ్మనాయుడు, డాక్టర్ యు.దేవపాలన, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కుందా సుబ్బారావు, ఎం.విష్ణు ప్రసాదు, కె. కమలేశ్వరరావు, కె. పాపారావు, కె. రామయ్య, అళహరి హరిబాబు, మలాది శ్రీనివాసరావు, జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి, ఊటుకూరి అన్నపూర్ణ, ఊటుకూరి రామకోటేశ్వరరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, చిన్ని మురళీకష్ణ, కుందా సుబ్బారావు,కూరపాటి రామకోటేశ్వరరావు, ఆర్.రాజశేఖర్, ధేనువకొండ సుబ్బారావు, స్వర్ణ సుబ్బారావు, షేక్ మస్తాన్, కోటయ్య, అన్నంగి సుబ్బారావు, ఆర్‌వి. రాఘవరావు, సంకాబాబు, జాగర్లమూడి ప్రతాపు, సందిరెడ్డి శ్రీనివాసరావు, కెవి. శ్రీనివాసరావు, మహమ్మద్ రఫి, పొడపాటి కష్ణారావు, నర్రా గోపాల్, పువ్వాడ రామకోటేశ్వరరావు జి శేషగిరి, బత్తుల అంజయ్య,ఆదాము పాల్గొన్నారు.

సాధారణ కాన్పుల పట్ల మక్కువ చూపాలి : డాక్టర్

ప్రజాశక్తి- వేమూరు

డాక్టర్ జరీనా పర్వీన్

గర్భిణులు సాధారణ కాన్పుల పట్ల మక్కువ చూపాలని వేమూరు కమ్యూనిటీ వైద్యశాల గైనకాలజిస్ట్ వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ తెలిపారు. స్థానిక సిహెచ్‌సిలో గర్భిణులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా పర్వీన్ మాట్లాడుతూ గర్భిణులు ఆపరేషన్ చేసి బిడ్డను తీసే అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా అంటూ వ్యాధులు, బ్లీడింగ్ సమస్యతో మహిళలు దీర్ఘకాలికంగా ఇబ్బందులు పడతారని అన్నారు. ఒకసారి ఆపరేషన్ చేయిస్తే తదుపరి కాల్పుకు కూడా ఆపరేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. అందువల్ల మహిళలు అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. సాధారణ కాన్పు ద్వారా తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. వేమూరు సిహెచ్‌సిలో అన్ని రకాల వ్యాధులకు వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వారి సేవలను, వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా కాన్పుల విషయంలో ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఆర్థికంగా చితికి పోవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి- కొల్లూరు

బాపట్ల జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు పి. నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గంయ్య మాట్లాడుతూ కొల్లూరు మండలంలో మాగాణి పొలాల్లో రెండో పంట కింద రైతులు మొక్కజొన్న ఎక్కువగా సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పంట చేతికందే దశలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మొక్కజొన్నలు మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఇసుక క్వారీల్లో యంత్రాలతో ఇసుక తవ్వుతున్నట్లు తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లంక గ్రామాల భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందన్నారు. నెలరోజుల నుంచి ఆగిపోయిన జువ్వలపాలెం ఇసుక క్వారీని తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, కొల్లూరు మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య, మండల కమిటీ సభ్యులు టి. సురేష్ ,బొనిగల సుబ్బారావు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంయ్య

పంగులూరు : బాపట్ల జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, కొనుగోలు చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడ్లారు. బాపట్ల జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా రైతులు మొక్కజొన్న పంట సాగు చేసినట్లు తెలిపారు. అద్దంకి వ్యవసాయ సబ్ డివిజన్‌లో 20వేల ఎకరాలు, మార్టూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో 20వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. రైతులు భారీగా పెట్టుబడులు పెట్టి మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. విత్తనాలు మొదలు వ్యవసాయం, ఎరువులు, పురుగుమందులు రేట్లు విపరీతంగా పెరగటంతో ఎకరాకు సుమారు రూ.40 వేల వరకూ పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందన్నారు. ఈ పరిస్థితుల్లో మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే, ప్రైవేట్ వ్యాపారులు , దళార్లు తక్కువ ధరలకు రైతుల దగ్గర సరుకును కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. తొలుత క్వింటా రూ.2,250 పలికిన మొక్కజొన్నను ఇప్పుడు రూ.2,100 అడుగుతున్నారన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెట్టి కొనుగోలు చేయించకపోతే ధర ఇంకా తగ్గించే అవకాశం ఉందన్నారు. పంట సాగులో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఎకరం రూ.15 వేల నుంచి రూ.20 వేల కౌలు వరకు తీసుకొని పంట సాగు చేసినట్లు తెలిపారు. దిగుబడి కూడా అంతంత మాత్రంగానే ఉందన్నారు. అద్దంకి, మార్టూరు, భట్టిప్రోలు తదితర ప్రాంతాల రైతులు మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. పంట ఇప్పుడే రైతులు చేతికి వస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న రామారావు

సాంఘిక సంక్షేమ అధికారుల తీరుపై నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో సాంఘిక సంక్షేమ అధికారుల తీరుపై దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవనంలో ప్రభుత్వం జగ్జీవన్‌రామ్ జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ డిడిగా లక్ష్మానాయక్ వచ్చాక సహపంక్తి భోజనాలు ఆపేశారన్నారు. లక్ష్మానాయక్ డిప్యూటీ డైరెక్టర్‌గా వచ్చాక దళిత ప్రజలకు, జిల్లా అధికారులకు మధ్య దూరం పెరిగిందన్నారు. ఆహ్వాన కార్డుల్లో మంత్రి స్వామి పేరు లేకపోవడంపై నీలం నాగేంద్రరావు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక జయంతి సభలో 10 మంది సామాజిక కార్యకర్తలు కూడా రాలేదంటే సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, దళిత నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మికి చైర్మన్ నాగవేణి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-దర్శి

నాగవేణి

దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన దర్శి 19వ వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి తనకు ఈ పదవి రావడానికి సహకరించిన టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దారం సుబ్బారావు సతీమణి నాగ వేణిని దర్శి ఏఎంసీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ సందర్భంగా నాగవేణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని నాగవేణి కలుసుకొని ప్రత్యేకంగా ఆమెను శాలువాతో సత్కరించారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దారం నాగవేణి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యాలను రైతులకు చేరేందుకు నాగవేణి ముందుండాలన్నారు.

ఆన్‌లైన్ పందెం నియంత్రణపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ఆన్‌లైన్ ప్రసారం, సోషల్ మీడియా వేదికలలో పందెం, జూదం ప్రకటనల నియంత్రణపై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ మురుగన్ సమాధానమిస్తూ రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ లిస్ట్2 ప్రకారం పందెం, జూదం రాష్ట్రాలకు సంబంధించిన అంశమని తెలిపారు. వీటితో కలిగే నష్టాల నియంత్రణకు కేంద్రప్రభుత్వం పలు విధాలుగా కృషి చేస్తోందన్నారు.

బాబూజగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గొప్ప సామాజిక సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. బాబూజగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతిగృహంలో శనివారం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, ఎస్సీ, ఎస్టీ నాయకులు చారువాక, ఎన్ ధర్మానాయక్, జి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్

ఎస్పీ నివాళి

దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ విజయసారథి, బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు అన్నారు. స్థానిక ప్రకాశం మున్సిపల్ పాఠశాల ఆవరణంలోని ఓపెన్ థియేటర్‌లో మహిళలకు 90 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ కింద 187 మందికి 90 రోజుల ట్రైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ సూచనల మేరకు రేపల్లె పట్టణంలో 500 మందికి, నియోజకవర్గస్థాయిలో వెయ్యి మందికి ఉచితంగా కుట్టుశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ ఆర్ఐ ప్రసాద్, టిడిపి నాయకులు శివప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గోగినేని పట్టాభి రామారావు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న దృశ్యం

మోటార్లు ప్రారంభిస్తున్న మేయర్, కమిషనర్

ఫిల్టర్‌బెడ్‌లో కొత్త మోటార్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని న్యూఫిల్టర్ బెడ్‌లో ఏర్పాటుచేసిన రెండు కొత్త మోటార్లను శనివారం ఉదయం నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు స్విచ్ ఆన్ చేసి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన సుమారు రూ.24 లక్షలతో ఈ మోటార్లను కొని వాటిని రన్నింగ్ లోకి తీసుకొచ్చినందుకు నగరపాలక సంస్థ కమిషనర్‌కు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూఈ మోటార్ల వల్ల జోన్ 7 వాటర్ సప్లైలో ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంఇ చంద్రయ్య, డిఇ అనిల్, ఏఈ రాజశేఖర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బూచేపల్లి

జగ్జీవన్‌రామ్‌కు బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చిన్ననాటి నుంచే సామాజిక న్యాయం కోసం పోరాడిన నేత బాబూజగ్జీవన్‌రామ్ నేటి యువతకు మార్గదర్శకులని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. బాబూజగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నియోజకవర్గ ఇంఛార్జి చుండూరు రవి, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్లు డాక్టర్ మాదాసి వెంకయ్య, వైయం ప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పట్టణ అధ్యక్షులు కఠారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌డిఏ పీడీ నివాళి

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా డిఆర్‌డిఏ-వెలుగు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగస్తుల జేఏసీ చైర్మన్ బి.నరేంద్ర, కన్వీనర్ కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జె.నారాయణరావు, అంబేద్కర్, ఎల్. కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు, కష్ణ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- రూ.75 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- 24 గంటల్లోనే కేసును ఛేదించిన జిల్లా పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 3న అర్ధరాత్రి జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి అంతర్ రాష్ట్ర ముద్దాయిని అరెస్ట్ చేశారు. రూ.55.50 లక్షల నగదు, రూ.20 లక్షల విలువ గల 24 సవర్ల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి వివరాలు వెల్లడించారు.

ఇంకొల్లు గ్రామంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా జాగర్లమూడి శివప్రసాద్‌కు చెందిన మూడు అంతస్తుల భవనం ఉంది. మూడో అంతస్తులోని పెంట్ హౌస్‌లోని బీరువాలో శివప్రసాద్ తాను శనగలు అమ్మగా వచ్చిన నగదు, తాను నడిపే స్కూల్ విద్యార్థులు చెల్లించిన ఫీజు మొత్తం రూ. 55.50 లక్షల నగదు, కుటుంబ సభ్యులకు చెందిన 24 సవర్ల బంగారు ఆభరణాలు ఉంచి తాళం వేశాడు. ఈ నెల 3న రెండో అంతస్తులో నిద్రపోయారు. ఉదయం ఇంటి తలుపులు, బీరువా పగులగొట్టి అందులో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించబడినట్లు గ్రహించి.. ఏప్రిల్ 4న ఉదయం ఇంకొల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భారీ చోరీ జరగటంతో ఎస్పీ తుషార్ డూడి కేసును సవాలుగా తీసుకొని చీరాల డిఎస్పీ మహమ్మద్ మోయిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, సిసి కెమెరాలను నిశితంగా పరిశీలిస్తూ ఉండగా గస్తీ విధులలో ఉన్న ఇంకొల్లు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె.హరిచంద్ర నాయక్, హోంగార్డ్ కె.పనిత్‌కుమార్‌కు వచ్చిన సమాచారం

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

మేరకు ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి.రమణయ్య, ఇంకొల్లు సబ్ ఇన్స్పెక్టర్ జి.సురేష్, ఇంకొల్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలసి ఏప్రిల్ 5న ముద్దాయి మహమ్మద్ షరీఫ్‌ను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. అతడిని అరెస్ట్ చేసి దొంగిలించబడిన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణాలోని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం, అహీద్‌పురం గ్రామానికి చెందిన నిందితుడు మహమ్మద్ షరీఫ్ గతంలో చెంచల్‌గూడా సెంట్రల్ జైలులో ఉండగా, గంజాయి కేసులో ముద్దాయి అయిన ఇంకొల్లు గ్రామానికి చెందిన సాయి పరిచయమై.. స్నేహితులయ్యారు. వారిద్దరూ తరచూ ఫోన్‌లో మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలో ముద్దాయి మహమ్మద్ షరీఫ్ మార్చి 30న సాయితో కలిసి ఇంకొల్లు గ్రామం వచ్చి సాయి దగ్గర వంట మాస్టరుగా పనిచేస్తున్నాడు. నేరప్రవృత్తి గల మహమ్మద్ షరీఫ్ ఈ నెల 3న రాత్రి సుమారు 12 గంటలకు ఫిర్యాది శివప్రసాద్ ఇంటికి వెనుక వైపుగా ఉన్న మెట్ల ద్వారా గోడపై నుండి దూకి, పైన ఉన్న పెంట్ హౌస్ గదికి వేసిన తాళం, బీరువాలను చెలగ పార, సీలింగ్ ఫ్యాన్‌కు ఉండే ఇనుప కడ్డీతో పగలగొట్టి అందులో ఉన్న డబ్బుల కట్టలు, ఒక స్టీలు గిన్నెలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించారు. పోలీసుల విచారణలో ముద్దాయి మహమ్మద్ షరీఫ్‌పై తెలంగాణ రాష్ట్రంలో పలు పోలీస్‌స్టేషన్లలో 14 కేసులు నమోదు అయిఉన్నట్లు గుర్తించారు. కొన్ని కేసులలో జైలు శిక్షలు కూడా విధించినట్లు తెలుసుకున్నారు.

పోలీసులకు ప్రశంసాపత్రాలు

భారీ చోరీ కేసులో ముద్దాయిని నేరం జరిగిన 24 గంటలలోనే అరెస్టు చేసి అతని వద్ద నుండి చోరీ సొత్తు రికవరీలో ప్రతిభ కనబరిచిన చీరాల డిఎస్పీ మహమ్మద్ మోయిన్, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి.రమణయ్య, ఇంకొల్లు సబ్ ఇన్స్పెక్టర్ జి.సురేష్, ఇంకొల్లు పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి.వీర్రాజు, కానిస్టేబుల్ కె.హరిచంద్రనాయక్, జికెవి.సుబ్బారావు, ఏ.ముకేష్ వర్మ, కె.పనిత్‌కుమార్, ఎన్.శరత్‌బాబును బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసాపత్రాలు, నగదు బహుమతి అందజేశారు.

ఎమ్మెల్యే అభినందన

గంటల వ్యవధిలోని భారీ చోరీ కేసును ఛేదించిన చీరాల డిఎస్పి మహమ్మద్ మోయిన్, ఇంకొల్లు సిఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి.సురేష్, సిబ్బందిని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు.

నిఘా విభాగం విధులు కీలకం: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్పీ తుషార్‌డూడి

పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూఢ రహస్య సమాచారం సేకరించ వలసిన విధానం, వ్యవహరించ వలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు, మెళకువలు తెలియజేశారు. సమావేశంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, జిల్లా ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ఉద్యోగికి నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-సిఎస్.పురం

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడుగా పని చేస్తూ సత్యనారాయణ శర్మ అకాల మరణం పొందారు. ఆయన కుమారుడు నారాయణస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ మేరకు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ కారుణ్య నియామక పత్రమును శనివారం అందజేశారు.

శ్రీదేవికి నివాళులర్పించిన మాజీ మంత్రి సురేష్

శ్రీదేవికి నివాళులర్పించిన మాజీ మంత్రి సురేష్

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి గ్రామ ఉప సర్పంచి దుంపా అనిల్ కుమార్‌రెడ్డి మాతృమూర్తి దుంపా శ్రీదేవి దశదిన కర్మలు శనివారం జరుగుమల్లిలో జరిగాయి. కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, డాక్టర్ మాదాసి వెంకయ్య, ఢాకా పిచ్చిరెడిడ్డి, వైసీపి సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, కొర్రకూటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్దులను అభినందిస్తున్న చైర్మన్ ఏవి రమణారెడ్డి

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తాళ్ళూరు

స్థానిక శ్రీసరస్వతి హైస్కూల్ విద్యార్థులు గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. టి టెన్ టెన్నిస్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన పోటీల్లో అండర్ 17విభాగంలో 10వ తరగతి విద్యార్థి తిరుపతిరెడ్డి, ప్రసాద్ అండర్ 14 విభాగంలో 8వ తరగతి చెందిన కె కార్తీక్‌రెడ్డి, ఎం కార్తీక్ 9వ తరగతికి చెందిన పి సంతోష్ జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ ఏవి రమణా రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు వి శ్రీరామమ్మూర్తి, పిఇటి బిజ్జం, వికాస్ పాల్గొన్నారు.

నేడు డాక్టర్ బూచేపల్లి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బుచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం11 గంటలకు పొదిలి రోడ్‌లోని వైసిపి కార్యాలయంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారని వైసిపి అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ విభాగాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

బాబూజగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

జగజ్జీవనరామ్‌కు నివాళిఅర్పిస్తున్న మాజీ ఎంపిపి

జగజ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-టంగుటూరు

స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ మొదటి ఉప ప్రదాని బాబు జగజ్జీవన్‌రామ్ 118వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగజ్జీవనరామ్ విగ్రహని కి మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. టిడిపి అధ్యక్షులు కామని విజయకు మార్, బెజవాడ వవెంకటేశ్వర్లు, కొమ్ము బాను చందర్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని వాగుమడుగు సర్పంచ్ బూదాల జోసెఫ్ కమలాకర్‌రావు, మాజీ ఎంపీటీసీ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మంచికల చిన్నకోటేశ్వరరావు అన్నారు. స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి స్మారక భవనంలో జగజీవరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పి బాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులవివక్షత, అనసివేతలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులు అన్నారు. కార్మిక, వ్యవసాయ, కమ్యూనికేషన్, రక్షణశాఖల మంత్రిగా 30ఏళ్లు నిర్విరామంగా పనిచేసి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషివలుడని కొనియాడారు. తొలుత ఆయన చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పందిటి ఏసేపు, సిపిఎం కార్యదర్శి ఆరికట్ల శ్రీనివాసులు, జెవివి మండల అధ్యక్షులు పివి కొండయ్య, నిశనం డేవిడ్, పాత్రికేయులు పత్రా పిచ్చయ్య, చింతగుంట యోబు, పందిటి వెలుగొండయ్య పాల్గొన్నారు.

సిఎస్ పురం : భారతదేశ మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఎన్‌సి మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, వల్లపుశెట్టి వెంకట్‌నారాయణ, కె వెంకటకొండయ్య, బత్తుల శ్రీను, దనేంకుల నాగరాజు, కోటగిరి ప్రసాదు, బండారు వెంకటరమణ పాల్గొన్నారు.

దర్శి : నరసరావుపేటలో టిడిపి పల్నాడు జిల్లా కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడారు. జగజ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌బాబు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జగజ్జీవన్ విగ్రహానికి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం ఘన నివాళి అర్పించారు.

బాబుజగ్జీవన్ జయంతి వేడుకల్లో కొనకనమిట్ల నాయకులు

జగజ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సిఎస్‌పురం నాయకులు

యువత సేవ అభినందనీయం

- నిరు పేదలు, అనాధలకు అండ
- కరోనా కాలంలో విస్తృత సేవలు
- హెల్పింగ్ హాండ్స్‌కు నేటికి ఐదేళ్ళు

ఆహార పాకెట్లు తీసుకుపోతున్న యూత్ హెల్పింగ్ సిబ్బంది

ప్రజాశక్తి - టంగుటూరు

ఒక చిరుద్యోగ యువకుడి మదిలో మెదిలిన మంచి ఆలోచన సహచర మిత్రులకు ఆదర్శంగా నిలిచింది. వీరి కలయిక అన్నార్తులు, అనాధలు, నిరు పేదలకు అండగా మారి ఆకలి తీర్చింది. వీరు అంతా కలిసి ఏర్పాటు చేసుకున్న యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ గత ఐదేళ్ళుగా తమ సేవాలను కొనసాగిస్తోంది. కరోనా కష్ట కాలంలో అభాగ్యులకు తోడుగా నిలిచిన సంస్థ ఆదివారంతో ఐదో వసంతంలోకి అడుగిడితోంది. కరోనా కాలంలో పేదలు, యాచకులు, మతి స్థిమితం లేని వారితో అనేక మంది ఆకలి తీర్చారు. అభాగ్యుల భాదలు చూసి టంగుటూరుకు చెందిన ఓ చిరుద్యోగి దేవరపల్లి చంద్రశేఖర్ చలించారు. జమ్ములపాలెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట ఆపరేటర్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్ తన ఆలోచనలు తన మిత్రులతో పంచుకున్నారు. టంగుటూరు గ్రామానికి చెందిన కురుగుండ్ల ప్రవీణ్, చల్లాపల్లి సుబ్బారావు, చాట్రగడ్డ శ్యామ్ అతనికి తోడయ్యారు. 2020 ఏప్రిల్ 6న యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్‌ను ప్రారంబించారు. క్రమంగా వీరి సేవలో మరో 50మంది భాగ స్వాములు

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న హెల్పింగ్ సిబ్బంది

అయ్యారు. వీరంతా బాగ స్వాములై నప్పటి నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఐదేళ్ళు 875సేవా కార్యక్రమాలు

ఐదేళ్ళుగా 875 సేవా కార్యక్రమాల ద్వారా నిరు పేదలు, అనాధలు, వృద్దులకు సేవలు అందించారు. నేటికి రూ.18,74,036లను యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ద్వారా సేవలకు ఖర్చు చేశారు. శింగరాయకొండ నుంచి వల్లూరు వరకు జాతీయ రహదారి వెంటతిరిగే అభాగ్యులకు భోజనం అందించారు. ఎన్నో నిరు పేద కుటుంభాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న నిరు పేదలకు ఆర్థికంగా సహాయం చేశారు. దుస్తులు పంపిణీ చేశారు. పుట్టిన రోజుల సందర్భంగా దాతలిచ్చే ఆర్థిక సహకారంతో సేవలు కొన సాగిస్తున్న వీరు, దాతలు లేని వేళ సొంత నిధులతోనే కొనసాగిస్తున్నారు. పేదరికమే ప్రామాణికంగా వీరి సేవలు కొనసాగిస్తున్నారు. అందరితో శెహబాష్ అనిపించుకుంటున్నారు.

దాతలు ముందుకు వస్తే మరిన్ని సేవలు

దేవరపల్లి చంద్రశేఖర్

ఆహార పంపిణీకి పలు సేవా కార్యకమాలకు అనువైన వాహనం కావాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న వాహనం పూర్తిగా మరమ్మత్తులకు గురైందని ఆర్గనైజేషన్ నిర్వాహకులు దేవరపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. దాతలు మంచి మనస్సుతో ముందుకు వచ్చి మరమ్మతులకు గురైన వాహనంనకు చేయూతనివ్వాలని కోరుతున్నాం. అనాధలు, నిరుపేదలు, అభాగ్యులకు అండగా ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదలకు వైద్యానికి ఆర్థిక తోడ్పాటు అందించాలన్నదే తమ ఆర్గనైజేషన్ లక్ష్యం అన్నారు. దాతల సహకారం కావాలని, దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లిలో మాజీ ఉప పధాని బాబూ జగజ్జీవన్‌రావు జయంతి వేడుకలలో మాజీ మంత్రి, వైసీపి పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపి నాయకులు ఢాకా పిచ్చిరెడ్డి, వైసీపి సీనియరు నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, కొమ్మాలపాటి మధన మనోహరరావు, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ జిలాని భాష

హెల్మెట్ ధరిస్తే రక్షణ

ప్రజాశక్తి - వెలిగండ్ల

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపటం వలన ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరగదని ఎఎస్ఐ షేక్ జిలాని భాష అన్నారు. హెల్మెట్ ధరించడంపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- చీరాల

అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసి, విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చునని చాటిచెప్పిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కార్యదర్శి నూకతోటి బాబూరావు, ఎం.వసంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ కుల వివక్ష ఉందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, ఉసురుపాటి సురేష్ , ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మి నరసయ్య, వందనం, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ సేవలు ఎనలేనివి అని వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్ తేళ్ళ రాంబాబు, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మి నరసయ్య, వందనం,మార్కు పాల్గొన్నారు.

అద్దంకిలో నివాళులర్పిస్తున్న నాయకులు

రేపల్లె : జగ్గీవన్‌రామ్ జయంతిని సిపిఎం కార్యాలయంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సిపిఎం నాయకుడు జి.దానియేల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ భారత ఉపప్రధానిగా, కార్మికశాఖ మంత్రిగా భారతదేశ ప్రజలకు సేవలు అందించిన మహోన్నతి వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,కెవిపిఎస్, ఇతర ప్రజాసంఘాలు నేతలు బి.నాగరాజు,కె.ఆశ్వీరాదం, డి.బాబూరావు, కె.చిట్టిబాబు, ఎం.వెంకటేశ్వరరావు, బి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

కొల్లూరు : బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్ర మంలో పెదపూడి నాగరాజు, గోరికిపూడి ఏబెల్ , తులామాన్, బుర్రి జగన్, ఎడ్ల శ్రీనివాస్, సురేష్ ,చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కష్ణ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశాభివద్ధికి తన వంతు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వింజనంపాడు మాజీ సర్పంచి వజ్జ సుబ్బారామయ్య, పంచాయతీ కార్యదర్శి శరత్, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో నివాళులర్పిస్తున్న నాయకులు

అద్దంకి : బిఎస్ పి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి జోసెఫ్, బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ, పాలెపోగు డగ్లస్, జైభీమ్ రావ్ పార్టీ అద్దంకి ఇన్‌ఛార్జి పులిపాటి హేబేలు, పాస్టర్లు ఆర్.భాస్కర్, కె.రామారావు, ఎ.బర్నబసు, పి.రమేష్ గాంధీ, ఎం. ఆనంద్, ఎం.ముసలయ్య

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని కట్టకింద పాలెంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, అన్నంగి సుబ్బారావు, స్టాలిన్ పాల్గొన్నారు.

వేటపాలెంలో నివాళులర్పిస్తున్న తహశీల్దారు

చిన్నగంజాం : తహశీల్దారు కార్యాలయం వద్ద బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో విఆర్ఒలు దానియేలు, నాగేశ్వరావు, పద్మ పాల్గొన్నారు

వేటపాలెం : స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్తగా పేరొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి బాబు జగ్జీవన్‌రామ్ అని తహశీల్దారు పి. పార్వతి కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కొనసాగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు శ్రీకాంత్, విఆర్ఒలు ప్రశాంతి, నాంచారయ్య, పురుషోత్తం సర్వేయర్లు శివ ప్రసాద్, బాలు మహేంద్ర, అటెండర్ శోభ రాణి పాల్గొన్నారు

సంతమాగులూరు : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలంటే ఉన్నత విద్యే అత్యుత్తమ మార్గమని సామాజిక అసమానతలకు ధైర్యంగా ఎదురుగా నిలిచి పోరాడిన జగ్జీవన్‌రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు నాయకులు శరత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుంచే అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి .కొండయ్య, కె. నాగేశ్వరరావు, వై. భాస్కరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ వినయ్ కుమార్ ,అడుగుల శ్రీనివాసరావు, ఆర్‌టిసి నాయకులు కుమార్,గేరా సురేష్, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొల్లూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్లు

మీ పంచాయితీల కోసం తీయాలా ..!

ఐదో వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

ప్రజాశక్తి - చీరాల

సెలవు రోజు మున్సిపల్ కార్యాలయానికి తాళం వేస్తారని, ఇది అందరికి తెసిన విషయమని ఐదవ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి పేర్కొన్నారు. ఎవరిని తెచ్చి కార్యాలయంలో పంచాయితీలు చేయాలని చూస్తున్నారని, అది వైసిపి కార్యాలయం కాదని, ప్రభుత్వ కార్యాలయం అన్న విషయాన్ని గుర్తుంచు కోవాలని లక్ష్మి తెలిపారు. మీ పంచాయతీలకు గేట్లు తీయాలా అని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయం గేట్లు వేసి ఉన్నాయని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో టిడిపి కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడారు. సెలవు దినకావడంతో సిబ్బంది గేట్లకు తాళాలు వేశారని, లోపల విలువైన సామగ్రి పోతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. గతంలో రాజకీయ పార్టీ నాయకులు చీరాలను భ్రష్టు పట్టించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కొండయ్య పాలనలో చీరాల ప్రాంత ప్రజల ప్రశాంతంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే సిఎం అడుగుజాడల్లో నడుస్తూ కోట్ల రూపాయలు తెచ్చి నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఉల్లిపాయల సుబ్బయ్య, సల్లూరి సత్యానందం, నాయకుల గుంటూరు మాధవరావు మల్లెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ సిఐగా సుబ్బారావు

ప్రజాశక్తి - చీరాల

చీరాల వన్‌టౌన్ సిఐగా సూరేపల్లి సుబ్బారావు శనివారం రాత్రి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలులో ఎస్‌సి,ఎస్‌టి సెల్ విభాగంలో సిఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ సిఐగా విధులు నిర్వహించి శ్రీనివాసరావు పోలీస్ ఉన్నతాధికారులు విఆర్‌కు పంపారు. నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు గతంలో ఈపురుపాలెం ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావుకు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మృతిచెందిన శివకాశి

గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలోని అనంతపురం - అమరావతి జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కోడె శివకాశి (10) రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో శివకాశికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటిన ప్రైవేటు వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శివకాశి మతి చెందాడు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ ఎస్. అంకమ్మరావు తెలిపారు.

'ఉపాధి' లక్ష్యాల సాధనకు కృషి

- గత ఏడాది 1.29 కోట్ల పనిదినాలు కల్పించాం
- రూ.272 కోట్ల వేతనాలు చెల్లించాం
- 9500 ఫారం పాండ్స్ నిర్మాణం
- రాబోయే 3 నెలలకు పనుల ప్రణాళికలు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ తమీమ్‌అన్సారియా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించటంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.35 కోట్ల పని దినాలు కల్పించటం లక్ష్యంగా, ఇప్పటి వరకు 1.29 కోట్ల పనిదినాలు (96 శాతం) కల్పించినట్లు ఆమె తెలిపారు. ఒంగోలు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 2.95 లక్షల కుటుంబాలలోని 5.06 లక్షల మంది వేతనదారులకు పనులు కల్పించి, వేతనాల రూపంలో రూ.272 కోట్లు చెల్లించామన్నారు. ఈ పథకంలో జిల్లాలో ఇప్పటివరకు 4 లక్షలా 42 వేల కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేశామన్నారు. పథకంలో భాగంగా గ్రామాలలో మౌలిక వసతులైన పశువుల షెడ్స్, సిమెంట్ రోడ్స్, తారు రోడ్లు, సుస్థిర వసతులైన గ్రామీణ ప్రజలుకు రైతుల పొలంలో పంట సంజీవనీలు నిర్మించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిలో గ్రామీణ మౌలిక సదుపాయాల పనులలో రూ.180.70 కోట్ల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, సిసి డ్రెయిన్లు, బిటి రోడ్లు, టూరిజం రోడ్లు, ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు అనుసందానం చేసే అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 1369 పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 1180 పనులు సంబందించి క్షేత్ర స్థాయిలో నిర్మాణం పూర్తి చేశామన్నారు. 141 పనులు పురోగతిలో ఉన్నాయని, ఇందుకు రూ.132.02 కోట్లు ఖర్చు చేశామన్నారు.

చెరువుల పూడికతీత, పునరుద్ధరణ పనులు

గ్రామాలలో ఉన్న చెరువులలో పూడిక తీయటం ద్వారా రాబోవు వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవచ్చన్నారు. తద్వారా గ్రామ ప్రజలకు, పశువులకు తాగు నీటి సౌకర్యంతో పాటు రైతులకు వ్యవసాయం అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుదన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం లో 546 చెరువులలో పుడిక తీత పనులను చేపట్టాలని, ఇందుకు రూ.54.60 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు.

పల్లె పుష్కరిణి, కోనేరుల పునరుద్ధరణ

గ్రామాలలో ఉండే చెరువులను కేవలం వ్యవసాయ అవసరాలకి కాకుండా వాటిని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన కూడలి ప్రదేశాలుగా అభివద్ధి చేసుకుంటూ చెరువుపై మొక్కలు పెంచడం, వాకింగ్ ట్రాకులు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా కూడలి ప్రాంతాలుగా అభివద్ధి చేయాలనే లక్ష్యంతో జాతీయ మరియు రాష్ట్ర రహదారుల వెంట ఉన్న చెరువులలో పూడిక పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను గ్రామ జనాభా 1000 పైబడి ఉండి, చెరువు విస్తీర్ణం కనీసం ఒక ఎకరం నుండి 5 ఎకరాల వరకు, 8 నుండి 12 నెలల వరకు నీటి నిల్వ ఉండి చెరువులను మండలానికి కనీసం రెండింటిని తీసుకోవాలన్నారు. వీటిని రాష్ట్ర, జిల్లా మండల స్థాయి అధికారులు దత్తత తీసుకొని అభివద్ధి చేయాలన్నారు.

సామాజిక విప్లవయోధుడు జగ్జీవన్‌రామ్

ఘన నివాళులర్పించిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

స్వాతంత్రం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా కొని యాడారు. విలువ లతో కూడిన ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని, నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని ఆమె పిలుపు నిచ్చారు. శనివారం ఒంగోలు నగరంలోని డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని సమాజ అభ్యున్నతి కోసం కషి చేశారన్నారు. ఆయన జీవితాన్ని సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం, దేశ అబివద్ధికి అంకితం చేశార న్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్.విజయకుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం, రాజ్యాంగ అమలులో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. జెసి ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో జిల్లా యంత్రాంగం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలూ కషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

హక్కులను పోరాడి సాధించుకోవాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

హక్కుల కోసం యాచించకుండా, పోరాడి సాధించుకోవాలనే బాబూ జగజ్జీవన్‌రామ్ పిలుపును ఆచరించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం సూచించారు. బాబూజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆయన విగ్రహానికి కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులుతో కలిసి రఘురామ్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ బాబూజగ్జీవన్‌రామ్ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడినట్లు గుర్తు చేశారు. సామూహిక అసాంఘిక కార్యక్రమాలకు వ్యతిరేకంగా దేశంలోని కుల వివక్షతపై, సాంఘిక వివక్షపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వాతంత్రం అనంతరం తొలి ఉపప్రధానిగా ఎన్నికవడం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందని, అంతేకాకుండా కేంద్ర కార్మిక మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు రూపొందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

- వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం
- హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ కె.మన్మథరావు

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రతి ఒక్కరికీ ఈరోజు ఆరోగ్య పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, వారికి ఆరోగ్యంపైన ముందు అవగాహన తీసుకొచ్చి ఆ తర్వాత వైద్యపరీక్షలు నిర్వహించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె మన్మథరావు సూచించారు. శింగరాయకుడు మండలం, బింగినపల్లి గ్రామంలో అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె మన్మథరావు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మన్మథరావు మాట్లాడుతూ అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ మెడికల్ క్యాంపు ఎంతోమందికి ఉపయోగపడే విధంగా ఉందని వివరించారు. కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బింగినపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఎపి టూరిజం కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూఈ గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎస్‌సి, ఎస్‌టి మరియు పేద వర్గాల ప్రజలకు అవసరమైన ఇళ్లపట్టాల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో విజయవాడకు చెందినా వినీల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నూకసాని సుబ్బారావు, ఒంగోలుకు చెందిన కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆనంద్‌యాదవ్, డాక్టర్ పి.ఉదయ్ కుమార్, డాక్టర్ జి.విజయలక్ష్మి, డాక్టర్ సుజని సుంకర, డాక్టర్ ఎం.వెంకటనాగరాజు పాల్గొని గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పులి ప్రసాదు, పులి మాలకొండయ్య, చీమకుర్తి కష్ణ, కూనపరెడ్డి వెంకటసుబ్బారావు, తహశీల్దార్ టి.రవి, టిడిపి ఒంగోలు పార్లమెంటు లీగల్‌సెల్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ జెట్టి జానకిరామిరెడ్డి, నూకసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

'మునిగిన' రైతన్న

వేసవి ప్రారంభంలో వచ్చే అకాలవర్షాలు రైతులకు నష్టాన్ని తెచ్చాయి. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో వరి పంట కోసి పొలాల్లోనే ఉంది. కొన్ని చోట్ల ధాన్యం ఆరబెట్టిన పరిస్థితి ఉంది. మొక్కజొన్న గింజలను రైతులు పొలాల్లో ఆరబెట్టారు. గత రెండు రోజులుగా దంచికొట్టిన వర్షాలకు బొప్పాయి తోటలు, పూలతోటలు దెబ్బతిన్నాయి. లేత మామిడి కాయలు గాలులకు రాలిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న మినుము, పిల్లిపెసర పంటలు నీటమునిగాయి. ఆలస్యంగా సాగు చేసిన బర్లీ పొగాకు ఆకు కొట్టి పొలాల్లోనే ఉండిపోయింది. ఈ వర్షాలకు పొలాల్లోనే ఉన్న పొగాకును రక్షించుకునేందుకు రైతులు ఇక్కట్లు పడ్డారు. వేమూరు నియోజకవర్గంలో కొల్లూరు, భట్టిప్రోలు ప్రాంతాల్లో ఉన్న ఇటుకల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. వేసవి కాలంలోనే అత్యధికంగా ఇటుకల తయారీ జరుగుతుంది. కొల్లూరులో ఇటుకల బట్టీల వారు భారీ ఎత్తున ఇటుకలు కోసి ఆరబెట్టి ఉన్న దశలో కురిసిన భారీ వర్షానికి పచ్చి ఇటుకలు పనికి రాకుండా పోయాయి.

విద్యుత్ శాఖలో ఇటీవల కాలంలో ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్నాయి. సిబ్బంది మధ్య సమన్వయ లోపం, ఒకింత నిర్లక్ష్యం, ముందు జాగ్రత్త చర్యల్లో లోపాల కారణంగా విద్యుత్ సిబ్బంది విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారు. బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం ఈపూరు వద్ద జరిగిన ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగులు లీలా దుర్గాశంకర్, మహేష్ అక్కడికక్కడే మరణించారు. పాత విద్యుత్ లైన్లు, పాత తీగల కారణంగా అవి తెగి పడి, విద్యుత్ స్తంభాలు పడిపోయి.. పొలాల్లో ఉన్న గేదెలు, జీవాలు విద్యుత్ షాక్‌కు గురై మరణిస్తున్న ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడల్లా సంతాపాలతో సరిపెడుతున్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలి. పాత విద్యుత్ లైన్లను మార్చాల్సి ఉంది.

రోజువారీ పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న కూలీలు ఆటోలు, వ్యాన్లలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. రహదారులు సక్రమంగా లేకపోవడం, అతివేగం, అధిక లోడు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు ఈ తరువాత కోలుకొని పనులు చేసుకోవడం సాధ్యపడటం లేదు. అధికారులు రహదారి భద్రతా మాసోత్సవాలతో సరిపెట్టకుండా తరచుగా రహదారి తనీఖీలు చేపట్టాల్సి ఉంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.కొత్త గొల్లపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో ప్రసంగించి పేదరిక నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.పేదలకు పించన్లు ఇవ్వడం అనేది ప్రతి నెల జరిగే కార్యక్రమం అయినా సిఎం ప్రత్యేకంగా పాల్గొని జిల్లా ప్రజలకు పీ4 విధానం అమలు గురించి వివరించారు. దీన్ని జిల్లాలోని సచివాలయాల వారీగా ఎలా అమలు చేయాలి అన్న విధానం గురించి అధికారులకు తెలియజెప్పారు. గ్రామాలు, మండలాల్లో ఉన్న ధనవంతులు తమ పరిధిలో ఉన్న అత్యంత పేదలను ఆర్థికంగా ఆదుకోవాల్సి విధానం గురించి తెలియజెప్పారు. శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇప్పటికే పీ4 అమలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో కుటుంబ వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులకు సంబంధించి మొత్తం 27 ప్రశ్నల ద్వారా డేటాను సేకరించడం జరిగింది. సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని చెబుతున్నారు. ఇది ఆచరణలో ఎంత వరకు పేదలకు ఉపయోగపడుతుందో చూడాలి.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా